సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,25 జనవరి 2024

జగన్‌ను కలిసిన పొన్నాల అనిత

సీఎం దృష్టికి చింతలపూడి, పోలవరం నియోజకవర్గ సమస్యలు - పరిష్కరిస్తానని హామీ

తాడేపల్లి/ఏలూరు,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రి, దివంగత నేతకోటగిరి విద్యాధర రావు కుమార్తె పొన్నాల అనిత కలుసుకొన్నారు. ఈ సందర్భంగా అనిత సీఎంకి పలు సమస్యలు వివరించారు. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చింతలపూడి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు రావలసిన ఆర్థిక సహకారం మంజూరు చేయాలని,భూములు ఇచ్చిన రైతులందరికీ సమానంగా ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. నిర్వాసితుల సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి , వారికి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా జిల్లాలోని ముఖ్య సమస్యలను ప్రస్తావించారు. అయితే ఒక ప్రశ్నకు అనిత సమాధానం ఇస్తూ సీఎంతో కలిసిన ఈ సందర్భంలో ఎటువంటి రాజకీయ ప్రస్తావన రాలేదని ఆమె 'సూర్య ప్రతినిధి'కి వివరించారు.

ప్రజల సంతృప్తి పెరిగేలా అర్జీల పరిష్కారం

జగనన్నకు చెబుదాం - స్పందనలో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:సమస్యల పరిష్కారంలో ప్రజల సంతృప్తిస్థాయి పెరిగేలా అర్జీలపరిష్కారం ఉండాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.బుధవారం జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ ఆశ్రమం బాలుర పాఠశాల ఆవరణలో'జగనన్నకు చెబుదాం-స్పందన' కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఏ పివోయం. సూర్యతేజ, ఆర్డిఓ అద్దయ్య, హౌసింగ్ పిడి కె. రవికుమార్, జిల్లా వ్యవసాయశాఖ జెడి రామకృష్ణతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా అర్జీలు వచ్చాయని తెలిపారు. స్థానిక సమస్యలకు మండలస్థాయిలో పరిష్కారంచూపించడంకోసంప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అర్జీలు న్యాయమైన పరిష్కారం చూపేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమస్యలుత్వరితగతినపరిష్కరించబడేందుకు కేటాయించిన సమయంలో వారికి నాణ్యతతో కూడిన ఎన్ డార్స్మెంట్ అర్జీదారునికి అందజేయాలని తెలిపారు.ధర్మగూడెంకు చెందిన సూరారెడ్డి తమ భూమిని ఆన్‌లైన్ అడంగళ్ నందు నమోదు చేయించమని కోరుతూ అర్జీ అందజేశారు.చంద్రమ్మ కాలనీకి చెందిన అగ్గమ్మ తమపేరుమీద ఉన్న డిఫాం పట్టాభూమిని సర్వేచేసి పట్టాదారుపాస్‌పుస్తకం ఇప్పించాలనిఅర్జీఅందజేశారు.రాచన్నగూడెంకు చెందిన నాగమణి తమ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి వ్యవసాయంచేస్తున్నాడని తమడాక్యుమెంట్‌ను పరిశీలించితమభూమిని ఇప్పించమని అర్జీఅందజేశారు. గంగన్నగూడెంకు చెందిన ముత్తమ్మ తమ సాగుభూమి చేస్తున్న వర్జీనీయ పొగాకు పంటను ధ్వంసం చేసిన వారిపై కేసు, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. అలాగే దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ జీవో నెంబర్ 3సుప్రీంకోర్టు రద్దుచేసినందున గిరిజనతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనికలెక్టర్ వైప్రసన్నవెంకటేష్‌కు వినతిపత్రం అందించడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో జెడ్పిటిసి ఎం.వసంతరావు,ఎంపిపి కె పోచమ్మ, సర్పంచ్ జగదాంబ, తహశీల్దారు జి.సుందర్ సింగ్, ఎంపిడిఓ కెఆర్ఎస్ కృష్ణప్రసాద్, వివిధశాఖలజిల్లాస్థాయిఅధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంబంధించి సీజర్స్‌పై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

భీమవరం,మేజర్‌న్యూస్: ఎన్నికలకు సంబంధించిన సీజర్స్‌పై ప్రత్యేక దృష్టి సారిం చాలని వివిధ శాఖల ఎన్ఫోర్స్మెంట్ అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఎన్నికల సీజర్స్ సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో సమావేశమైశాఖలవారీగా ఎన్ఫోర్స్మెంట్ విధి విధానాలను సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజర్స్‌ను పక్కాగా నియంత్రించుటకు ఈసీఐ ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థ (ఎలక్షన్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం)ను అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. దీనిపై వివిధ శాఖల ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సీజర్స్ కు సంబంధించిన ఎఫ్ఐఆర్, పట్టుబడిన వస్తువులు, నగదు, తదితర అంశాలన్నింటినీ పక్కాగా యాప్ లో నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే పరిస్థితులకు భిన్నంగా రానున్న సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలన్నారు. రానున్న ఎన్నికలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడమే లక్ష్యం అన్నారు. ముఖ్యంగా మద్యం, నగదు, మాదక ద్రవ్యాలతో ఓటర్లను(ప్రేరేపించేపరిస్థితులు ఏర్పడకుండాచర్యలుతీసుకోవాలన్నారు. అలాంటి కార్యకలా పాలను ముందస్తుగా గుర్తించి నిరోధించే ప్రక్రియలోభాగంగా నిఘాపెంచాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే ఇలాంటివి జరిగే అవకాశం ఉందన్నారు.చెక్ పోస్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ అప్రమత్తం కావాలన్నారు. మాదకద్రవ్యాలు, మద్యం ప్రభావితమయ్యే ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు.ఎన్నికలకమిషన్‌స్థిరనిబంధనలు, మార్గదర్శకాలు పక్కాగాఅమలుచేయాలని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల కొరకు నియమించిన ఆయా శాఖల ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అప్రమత్తం కావాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, సెబ్ అడిషనల్ ఎస్పీ ఎటీవీ రవికుమార్, జిల్లా ఆడిట్ అధికారి కే.ఎన్. వెంకటేశ్వరరావు, ఇన్కమ్ టాక్స్ అధికారి కే.సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటరమణ, ఫారెస్ట్ అధికారి ఎస్కే. ఫిరోజ్, వాణిజ్య పనుల శాఖ డిప్యూటీ ఏసి పివి హేమమాలిని, లీడ్ బ్యాంకు ప్రతినిధి బిబి నాయుడు, సెబ్ ఏ ఈ ఎస్ సి.భార్గవ్, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ వై.దుర్గా కిషోర్, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

భీమవరం,మేజర్‌న్యూస్:ఈనెల 25వ తేదీ గురువారం జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం కు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ, స్వీప్ యాక్టివిటిస్ కు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహనకార్యక్రమాలనుపెద్దఎత్తున నిర్వహించాల ని, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేందుకుముమ్మరంగాస్వీప్‌యాక్టివిటీస్‌ను నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ ప్రణాళికనుసిద్ధంచేసుకుని ముందుకు వెళ్లాలని, కళాశాలలు, వసతి గృహాలు, స్వయం సహాయక మహిళలకు రంగోలినిర్వహణ,విద్యార్థులకు పోటీలను నిర్వహించాలన్నారు. ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్‌ను, ఓటు హక్కు నమోదుకు ప్రోత్సహించిన స్వచ్ఛంద సంస్థలకు, కళాశాల, పాఠశాల గ్రూపు లీడర్లకు, ఎన్‌హెచ్ జి సంఘాలఅధ్యక్ష,కార్యదర్శులు, తదితరులకు సర్టిఫికెట్లను అందజేసే సన్మానించాలనితెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెవి అప్పారావు, ఎలక్షన్ సూపర్డెంటు వై దుర్గా కిషోర్, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అక్రమ కేసులకు బెదిరేది లేదు

- ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు

పాలకొల్లు,మేజర్‌న్యూస్:ప్రజల కోసం పనిచేసే నాపై పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్ని అక్రమ కేసులు బనాయించిన లొంగేదీ బెదిరేది లేదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుస్పష్టంచేశారు. ఆయన బుధవారం విజయవాడలోని ఎమ్మెల్యే ఎంపీల ప్రత్యేక కోర్టుకుహాజరైన సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు.2019లో ఆశ వర్కర్లు ఎన్నికల హామీలో జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలంటూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లేందుకు పాలకొల్లు రైల్వేస్టేషన్‌కి తెల్లవారు జామున మహిళలైన ఆశా వర్కర్లు వెళ్ళగా పోలీసుల అడ్డుకుని పోలీస్ స్టేషన్లో నిర్బంధించరన్నారు. ఏనాడూ పోలీస్ స్టేషన్ గడప ఎక్కని మహిళలను పోలీసులు నిర్బంధించడంతో వీరి వీరి కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన చెందారన్నారు. ఈ సమయంలో ప్రజాప్రతినిధిగాపోలీస్ స్టేషన్‌కి వెళ్లి శాంతియుతంగా ఆశా వర్కర్లు వదిలిపెట్టమని సిఐ,ఎస్ఐలను కోరానన్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు వదిలిపెట్టకపోవడంతో టిఫిన్లు భోజనాలు ఏర్పాటు చేశానన్నారు.అక్కడపోలీసులతోనూ స్నేహ భావంగా గడిపానని, మధ్యలో అన్న క్యాంటీన్‌కి వెళ్లి వచ్చానని వివరించారు. రెండు రోజుల తరువాత పోలీసుల విధులకు భంగం కలిగించానంటూ నాపై,నావెంటఉన్న వారిపై పోలీసుల అక్రమ కేసు బనాయించారని తెలిపారు.ఆశా వర్కర్లను వదిలిపెట్టమనిశాంతియుతంగా కోరితే నాపైఅక్రమకేసుబనయించడంఅన్యాయం అన్నారు.మహిళలైన ఆశ వర్కర్ల పక్షాన నిలబడ్డానని,చట్ట పరంగా నాకు హక్కు ఉందన్నారు .హాజరుఅయినవారుపెచ్చెట్టిబాబు,గండెటి వెంకటేశ్వర రావు, కర్నెన గౌరునాయుడు, ధనాని సూర్య ప్రకాష్, సలాది సత్తియ్యనాయుడు.

వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి

- ఎంపిలు మిథున్ రెడ్డి,కోటగిరి శ్రీధర్,ఎంఎల్ఎలు ఆళ్ళ నాని,బాలరాజు

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : వ్యక్తిగత ప్రతిష్టతను దిగజారిస్తున్న వారికి తగిన గుణపాఠంచెప్పేవిధంగా మండలాల వారిగా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో అంకాల గూడెం గ్రామంలో పోలవరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంఏర్పాటు చేయడంజరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిదులుగా విచ్చేసిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. పోలవరం నియోజవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ జరగ బోయే యద్ధనికి సిద్ధంగ ఉండాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి మంచి పేరు తీసుకువస్తానని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను ప్రజలకు అందజేస్తానని తెలిపారు. రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ చేస్తున్న

దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి వైసీపీ కార్యకర్తలు సిద్ధం గ ఉండాలని జిల్లా పార్టీ అధ్యక్షులు ఆళ్ల నాని తెలిపారు.

ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ ను, పోలవరం నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా తెల్లం రాజ్యలక్ష్మిలను నియోజకవర్గ ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అతిధులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, ఏపీ ఫుడ్ కార్పొరేషన్ నెంబర్ గంజిమల దేవి, పోలవరం మండల ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వికసిత భారత్ యాత్రలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ఫస్ట్

ద్వితీయ స్థానంలో అన్నమయ్య జిల్లా

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలో నవంబర్ 24 న ప్రారంభమైన యాత్రనేటితో528గ్రామపంచాయతీలలో పూర్తిచేసుకోగా, 481111 మందిని భాగస్వామ్యంచేసి కార్యక్రమం అమలులో ఏలూరు జిల్లా రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచింది.రాష్ట్రంలో ఏలూరు, అన్నమయ్య ప్రథమ, ద్వితీయ స్థానంలోనిలవగాప్రకాశంతృతీయస్థానంలో నిలిచింది. ప్రభుత్వ పథకాలు అమలులో ప్రజలకు అవగాహన కల్పించి, సంతృప్తికర స్థాయిలో అర్హతున్న ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కేంద్రప్రభుత్వం వికసిత భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని గతసంవత్సరంనవంబర్ 24 న ప్రారంభించింది. వివిధ శాఖలసమన్వయంతోకార్యక్రమాన్నిసమర్ధవంతంగా నిర్వహించ మని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేస్తే, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచనలతో జిల్లా యంత్రంగం 547 గ్రామపంచాయతీలలో పక్క ఏర్పాట్లు చేసుకొని రోజుకు10గ్రామాలు చొప్పున కార్యక్రమం నిర్వహిం చడానికి కార్యాచరణ చేపట్టింది. దానిలో భాగంగా కేంద్ర పథకాలైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కల్యాణ అన్న యోజన, కిసాన్ సమ్మాన్, జన్ ధన్ యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, ఉజ్వల యోజన, పోషణ అభియాన్, ఆయుష్మాన్ భారత్, హర్ గర్ జల్ జల్ జీవన్ మిషన్, కిసాన్ క్రెడిట్ కార్డు, స్వచ్ భరత్ మిషన్, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ముద్ర లోన్, విశ్వకర్మ యోజన తదితర పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడానికి వికసిత భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని అమలు చేసారు. ముఖ్యంగా భారతదేశం 2047 సంవత్సరానికి స్వతంత్రం వచ్చి శతాబ్దికాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి 450654 మందితో జిల్లాలో సంకల్ప ప్రతిజ్ఞ చేయించి ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడం విశేషం. ఆయుష్మాన్ భారత్ కార్డులు 4098 మందికి అందించగా 398 గ్రామ పంచాయతీలకునూరుశాతంఆయుష్మాన్‌భారత్‌సేవలు అందించేస్థాయికి నమోదు చేయడం జరిగింది. అలాగే హర్ ఘర్ జల్ క్రింద 185 గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం కూడా జిల్లాకు మంచి పేరు తెచ్చిందని చెప్పచు. వికసిత భారత్ అమలు తీరును పరిశీలించడానికి కేంద్రం నుండి సీనియర్ ఐ.ఏ.యస్ అధికారులైనా ఉమా నండూరి, పీయూష్ కుమార్ లను ప్రబారి అధికారులుగా నియమించగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గత సంవత్సరం డిసెంబర్ 12 , రాజ్యసభ మహిళా, యువజన, క్రీడల స్టాండింగ్ కమిటీ చైర్మన్ వివేక్ ఠాగూర్ జనవరి 18 19 20 తేదీలలో జిల్లాలో పర్యటించి వికసిత భారత్ సంకల్ప్‌యాత్ర అమలు తీరును ప్రశంసించారు.వికాసత్ భారత్ సంకల్ప్ యాత్ర అమలులో జిల్లాల వారీగా ర్యాంకులు ఏలూరు 481111 మందిని భాగస్వామయం చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానం, అన్నమయ్య 480600 మందితో ద్వితీయ స్థానం, ప్రకాశం 330180 మందిని భాగస్వామ్యం చేసి తృతీయ స్థానంలో ఉండగా,పార్వతీపురం మన్యం, శ్రీ సత్యసాయి, అనంతపురం, కాకినాడ, తిరుపతి, తూర్పుగోదావరి, కృష్ణ జిల్లాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాలలో నిలిచాయి. వికసిత భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం అమలు లో భాగంగా వ్యవసాయ శాఖ ప్రదర్శించిన డ్రోన్స్ ప్రదర్శన గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్శించగా, ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు చాలామంది మక్కువ చూపారు. పొగ రహిత గృహాలు ఉండాలని ఉజ్వల పథకంలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్స్ పొందిన తీరుపట్ల పలువురు ప్రశంసలు కురిపించారు.జిల్లాలో అన్ని గ్రామాలలో వికసితభారత్‌సంకల్ప్‌యాత్రవిజయవంతంచేయడానికి గత60రోజులు నుంచి పర్యవేక్షణ అధికారిగా సేవలందించిన జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభినందించారు.

ఎంపీడీవోగా ఎంవి రమణారావు

నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంవి రమణ రావు బుధవారంబాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వీకే వీరభద్రరావు పూర్తి అదనపు బాధ్యతలతో ఎంపీడీవో గా కొనసాగారు. రమణారావు ఎన్టీఆర్ జిల్లా నుండి బదిలీపై వచ్చారు. బాధ్యతలలో చేరిన ఎంపీడీవోను పంచాయతీలవిస్తరణ అధికారి ఆంజ నేయ శర్మ,వీరభద్రరావు,కార్యాలయ సిబ్బందివాసు,సురేష్, శ్రీరామ్, ఉపాధి హామీ సిబ్బంది రంగనాయకులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడి

లంచం తీసుకుంటుండగా పట్టివేత

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం రాత్రిఏసీబీ అధికారులు దాడి చేసి లంచం తీసుకుంటున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఏసీబీ దాడి కేసులో మరి కొంతమంది తప్పించుకునే ప్రయత్నం ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత సంక్రాతి, భోగి రోజు ప్రతికోళ్లలంక గ్రామంలో మద్యం పట్టుకొన్న కేసులో స్పాట్ లో ముద్దాయి దగ్గర రూ.34వేలు తీసుకున్నట్లు సమాచారం.41(ఎ) నోటీసు ఇవ్వడానికి మళ్ళీ రూ.10 వేలు పోలీసులు డిమాండ్ చేసినట్లుఆరోపణలు వచ్చాయి.దీనితోబాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. ఇంకా పూర్తి వివరాలు అందవలసి ఉంది.

విలన్ పాత్రలకు మార్క్స్,లెనిన్ పేర్లు తొలగించాలి

-గుంటూరు కారం సినిమా దర్శక నిర్మాతలకు వామపక్ష నేతల అల్టిమేటమ్

ఏలూరు,మేజర్‌న్యూస్ : గుంటూరు కారం సినిమాలో విలన్ పాత్రలకు ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ సోషలిస్ట్ విప్లవ నేత లెనిన్ పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ ఏలూరు ఎస్‌విసి., ఐ మాక్స్ థియేటర్ వద్ద వామపక్ష పార్టీలు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సెక్రటరీ బండి వెంకటేశ్వర రావు, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి బద్ధ వెంకటరావులు అధ్యక్షత వహించారు.సిద్ధాంతాన్ని మొట్టమొదటగా రష్యాలో ఏర్పాటు చేసి సోషలిస్ట్ సమ సమాజాన్ని స్థాపించిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు. సినీ రచయిత దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పట్ల గౌరవం ఉందని,తక్షణమే ఆపేర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలనికోరారు.లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు ఇంకా ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎంవిడి ప్రసాద్ జిల్లా కమిటీ సభ్యులు బి సోమయ్య, కె శ్రీనివాస్, నాయకులు పి ఆదిశేషు, కె విజయలక్ష్మి, వి సాయిబాబు, బి జగన్నాధ రావు, వైఎస్ కనకారావు, జిగోపి,ఎస్‌సత్యనారాయణ,ఆర్ నరసింహ మూర్తి, సిపిఐ నాయకులు ,వామపక్ష పార్టీల కార్యకర్తలుపాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

యలమంచిలి మండలం యలమంచిలి గ్రామానికి చెందిన చివటపు బాలాజీ సన్/ఆఫ్ నరసింహ నాగేశ్వరరావు అను నేను, వై7723887 నంబరు గల పాస్ పోర్టును కలిగి ఉన్నాను. జనవరి 23వ తేదీన బైక్ చించినాడ వెళుతుండగా నా చేతిలో ఉన్న వై7723887 నంబర్‌గల పాస్పోర్టు పడిపోయినది. నేను ప్రయాణించిన మార్గంలో ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా వై7723887 నంబరు గల పాస్‌పోర్ట్ దొరికినట్లయితే క్రింద అడ్రసుకు అందజేయగలరు.

ఇట్లు
చివటపు బాలాజీ సన్/ఆఫ్ నరసింహ నాగేశ్వరరావు
చెరుకూరి వారి వీధి ,రామాలయం వద్ద
యలమంచిలి - ప.గో. జిల్లా
సెల్: 95502 14481

మెగా డిఎస్‌సి ప్రకటనకు సిద్ధమవుతోన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- టెట్ కాం డిఎస్‌సి నిర్వహించాలి-బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ త్వరలో మెగా డిఎస్‌సి నోటిఫికెషన్ విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలియజేసినందుకు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,విద్యాశాఖామంత్రికి ఎపి వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సుధీర్ ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని లక్షలమంది అభ్యర్థులు టెట్ కొరకు వేచిచూస్తున్న తరుణంలో వారి నుండి వస్తున్న విన్నపాల మేరకు టెట్ కాం డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాల్సినదిగా తద్వారా క్రొత్తవారికి డిఎస్‌సి వ్రాసుకునేందుకై మరో అవకాశం లభిస్తుంది.గతంలో డిఎస్‌సి బ్యాక్ లాగ్ పోస్టులు నోటిఫికేషన్ వేసి, అనివార్య కారణాల వలన డిఎస్‌సి రద్దు చేయడం జరిగిందని కావున ప్రస్తుతం త్వరలో నిర్వహించబోవుచున్న డిఎస్‌సి ఆ బ్యాక్ లాగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని సుధీర్ ప్రభుత్వాన్ని కోరారు.

మద్ది ఆంజనేయ స్వామి ధర్మకర్తల మండలి డైరెక్టర్‌గా ఏడుకొండలు

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:లింగపాలెం మండలం కొనిజర్ల గ్రామానికి చెందిన నూజివీటి ఏడుకొండలును ఏలూరు జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన మద్ది ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఏడుకొండలు నియామకం పట్ల లింగపాలెం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

శివారు ప్రాంతం వరకు తాగునీరు

ప్రభుత్వవిప్ ముదునూరి

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :శివారు ప్రాంతాల వరకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంమే ప్రభుత్వ లక్ష్యము అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.

మండలంలోని కొప్పరు గ్రామంలో రూ:86 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. కొప్పరు బద్ద వారి పేటలో రూ: 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడి భవనమును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయినా కొప్పరు గ్రామం శివారు ప్రాంతం వరకు స్వచ్ఛమైన తాగునీరు అందించుటకు శాశ్వతమైన పనులను చేపట్టడం జరిగింది అన్నారు. కొప్పరు మంచినీటి చెరువు దగ్గర రూ: 30 లక్షలతో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేసి9 ఆవాసములలో 1600 మీటర్లు పైపులైను వేయటం జరుగుతుంది అన్నారు. చెరువు నుండి బయటకు వెళ్లే మంచినీరు త్వరగా వెళ్ళుటకు శాండ్ వాటర్ ఫిల్టర్ ను ఉపయోగించేవారుమని ఇప్పుడు మైక్రో ఫిల్టర్ ను ఉపయోగిస్తున్నామని ఆయనఅన్నారు. 9 ఆవాసమూలలో కొత్త పైపులైను వేసి శివారు ప్రాంతాల వరకు స్వచ్ఛమైన త్రాగు నీరును పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని రూ:86 లక్షలతో ఈరోజు పనులను చేపట్టటం జరిగిందని ఆయన అన్నారు. రెండు కోట్ల రూపాయలతో కొప్పరు, మల్లవరం, సేరేపాలెం మంగళగుంట పాలెం రుస్తుంబాద ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకోవటం సంతోష్ కరంగా ఉందని ఆయన అన్నారు. రూ: 30 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం జరుగుచున్నయ అన్నారు. గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాద రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడి ,ఎంపీపీ మైలా బత్తుల సోనీ, గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి ఎంపీటీసీ బద్ద శాంత కుమారి, రావి బ్రహ్మాజీ, పోలిశెట్టి గోపీనాథ్, రాబర్ట్, అందే కవి, పోలిశెట్టి బాబా, మానుకొండ సామ్యూల్, వడ్లపాటి సూర్రావు, కప్పల యోహాను, ముక్కు సత్యనారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

భీమడోలు,మేజర్ న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాల సిలిండర్లను వ్యాపార నిమిత్తం వాడుతున్న 5 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ సి ఐ యు. జె విల్సన్ తెలిపారు. మంగళవారం తమకు అందిన సమాచారం మేరకు వాణిజ్య అవసరాలకు సబ్సిడి గ్యాస్ సిలిండర్లు వాడుచున్నట్లుగా వచ్చిన విశ్వసనీయ సమాచార ప్రకారం భీమడోలు గ్రామంలో నిర్వహించుచున్న విజయ భవాని హోటల్ నందు తనిఖీ చేయగా 5 గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు గుర్తించామన్నారు.

హోటల్ యజమాని సన్న శ్రీనివాసరావును విచారించగా వ్యాపార నిమిత్తం వాణిజ్య గ్యాస్ సిలిండర్లు బదులుగా గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు వాడుచున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో రూ.12,844లు విలువ కలిగిన 5 గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు సీజ్ చేసి విజయ భవాని హోటల్ యజమాని అయిన సన్న శ్రీనివాసరావు పై నిత్యావసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీలో రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం,మేజర్ న్యూస్:జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ప్రసాదరాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 15,20, వార్డులకు సంబంధించి పీచు పాలెం సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడారు. మెడికల్ క్యాంప్ యందు ఏర్పాటు చేసిన రూములు, కంప్యూటర్ డేటా సెంటరు, హెల్ప్ డెస్క్ ,స్పాట్ రిజిస్ట్రేషన్, పరిశీలించారు ఎంతమంది వైద్యం పొందటానికి వచ్చారని ఆరా తీశారు . రోగులు యొక్క వివరాలను తప్పనిసరి కంప్యూటర్ కర్ణ చేయాలన్నారు . ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు ప్రతి ఒక్కరి దగ్గర ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం పొందటానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడారు. గతంలోరూ :5 ఐదు లక్షలు మాత్రమే ఆరోగ్యశ్రీలో వైద్యం పొందే అవకాశం ఉండేదని దాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ: 25 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం కొరకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న చెక్కుబుక్కులు దహనం

భీమవరం, మేజర్ న్యూస్:ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లా పరిధిలోని ఖజానా కార్యాలయములకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న చెక్కు బుక్కులను దహనము చేయడము జరిగిందని జిల్లా ఖజానా అధికారి అడారి గణేష్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రెవిన్యూ, పోలీసు, ఫైర్, ఖజానా అధికారుల సమక్షములో ఖజానా కార్యాలయంలో నిరుపయోగంగా వున్న చెక్ బుక్ లను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ ప్రభత్వ ఉత్తర్వుల మేరకు చాల కాలముగా నిరుపయోగముగా వున్న వివిధ రకాల చెక్కు బుక్కులు దహనము చేయమని ఆదేశములు జారీచేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పూర్తి చేయుటకు జిల్లా జాయింటు కలెక్టరు వారి ఆధ్వర్యములో పదిమంది జిల్లా స్థాయి అధికారులతో ఒక కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటి సూచనల మేరకు బుధవారం జిల్లాలో ఏడు ఉప ఖజానా కార్యాలయుయాలల్లో నిరుపయోగంగా ఉన్న 2,044 చెక్కు బుక్కులలోని 60,800 చెక్కులతో సహా దహనము చేయడము జరిగిందని జిల్లా ఖజానా అధికారి అడారి గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపకదళ అధికారి బి.శ్రీనివాస రావు, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, ఏటీవోలు అబ్దుల్ హాకీమ్, బి.లీల, యస్టివో ఏ.రవి వర్మ, జిల్లా ఉప ఖజానా అధికార్లు, రెవిన్యూ, పోలీసు, జిల్లా ఖజానా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచనలకు అనుకూలంగా నడుచుకోవాలి

... డాక్టర్ : సేవ నాగ జగన్ బాబురావు

కైకలూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర దళిత సంఘాల కార్యాలయంలో రాష్ట్ర మాల మహానాడు అండ్ అనుబంధ సంఘాల అధ్యక్షుడు డాక్టర్ సేవా నాగ జగన్ బాబురావు కమిటీలోకి మట్ట మోహన్ రావు కి పదవి కేటాయించిన బాబురావు.. ఆయనకి కైకలూరు నియోజకవర్గం మాల మహానాడు యూత్ కార్యదర్శిగా నియామక పత్రమును బాబురావు చేతులు మీదుగా అందించినారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ మట్ట మోహన్ కుమార్ ఈ పదవి ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలకు అనుకూలంగా దళితుల మీద జరిగే దాడులు ,ఫాల్స్ కేసుల విషయంలో తిరుగులేని పోరాటం చేయాలని బాబురావు అన్నారు. రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు యూత్ అంతా కూడా కులమతాలు కు అతీతంగా రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అందరూ బాబాసాహెబ్ అంబేద్కర్ వైపు చూస్తున్నారని, ఆయన ఆలోచనలలో ముందుకు నడవాలని విజయ్ సూచించారు. రాష్ట్ర మాదిగ దండారో ఉపాధ్యక్షులు ఏసు పోగు దానియేలు మాట్లాడుతూ ముఖ్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ఈ కమిటీ నియామవళిని విధి విధానాలను గౌరవిస్తూ భూస్వామ్య రాజకీయ పార్టీల నాయకులకు లోబడకుండా యూత్ డెవలప్మెంట్ చేయాలని దానియేలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు చీలి లావణ్య, అందుగుల ప్రతాప్ కుమార్, గరికి ముక్కు రాజేష్ , అద్దంకి కృష్ణ ,ఉమ్మెత్త రాఘవేంద్రరావు ,మహిత అందుగుల ,భూపతి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

పాలకొల్లులో క్రీడా పోటీలు ప్రారంభం

పాలకొల్లు ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజుల పాటు నిర్వహించనున్న మెగా క్రీడా పోటీలను , బుధవారం పాలకొల్లు, యలమంచిలి మండలం పాలకొల్లు టౌన్ ఫైనల్స్ క్రికెట్ మ్యాచ్ శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి డిగ్రీ కళాశాల నందు జరిగాయి, పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తనయుడు గుడాల సాయి బాలాజీ పాల్గొన్నారు, మున్సిపల్ కమిషనర్ బి శేషాద్రి, రెవెన్యూ సూపరిండెంట్ రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సీకమిషన్ మెంబర్ చెల్లె ఆనంద్ ప్రకాష్ ,మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ , పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చందాక సత్తిబాబు , స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దపాటి పెద్ది రాజు, రాష్ట్ర మహిళా సెక్రటరీ మద్దా చంద్రకళ రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ కర్ర జేయ సరిత, జిల్లా యువజన విభాగ సెక్రటరీ దేవ రాజేష్ , జిల్లా యువజన విభాగ జాయింట్ సెక్రెటరీ పేచ్చేటి కృష్ణాజి టౌన్ యూత్ అధ్యక్షులు మానుకొండ శ్రీనుబాబు జే సి ఎస్ 2 కన్వీనర్ మోర్త గిరీష్ , సోషల్ మీడియా కో కన్వీనర్ కెల్లా దుర్గారావు , పాలంకి శ్రీనివాస్ , మేడపాడు ఎంపీటీసీ డేగల సూర్య ప్రభ పాలకొల్లు రూరల్ పంచాయతీ మాజీ సర్పంచ్ గంట నరేష్ శీలం సూరిబాబు, ఆర్ నాగేశ్వరావు ఈద మధు, చాంద్ భాషా ,ఈయ్యపు సత్యకళ,కుసేమ్ ఝాన్సీ హేమలత , మం డెలబుజ్జి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం,మేజర్‌న్యూస్:శరీర దారుణ్యం,మానసిక వికాసానికి,క్రీడలు దోహద పడతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను స్థానిక వైన్ కాలేజీ ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో అర్బన్, మండలాల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు పురుషులు మహిళలు ఐదేసి టీములు చొప్పున మొత్తం 30 టీములు నియోజక వర్గస్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొననున్నారు. నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన వారిని ఎంపిక చేసి జిల్లా రాష్ట్ర స్థాయిలకు పంపించడం జరుగుతుందని ప్రసాద్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత్ అంబారీష్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసభలో ఆయన మాట్లాడుతు చదువుకునే వారికి సరైన సౌకర్యాలు లేక క్రీడలు ఆడే అవకాశం కోల్పోతున్నారని అన్నారు. దీన్ని గమనించిన ప్రభుత్వం గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించి ఆరోగ్యమంతమైన సమాజాన్ని స్థాపించాలని ఉద్దేశంతో స్కూళ్ల నుండి కాలేజీల వరకు ప్రభుత్వం యువతకు ఉచితంగా క్రీడా సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రైజ్ మనీని ప్రభుత్వా అందజేయడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడలలో ప్రావీణ్యం గల వారిని గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన పిఇటిలు సచివాలయం సిబ్బంది వాలంటరీలు కు ముదునూరి ప్రసాదరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో అచ్యుత అంబారీష్ మాట్లాడుతూ నియోజకవర్గం స్థాయిలో జరిగే క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, కబడ్డీ, కోకో ఆడుదాం ఆంధ్ర క్రీడలు లో పాల్గొనే క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయికి వెళ్లి నరసాపురం పేరు నిలబెట్టాలన్నారు. గెలుపు ఓటమి భావన లేకుండా క్రీడా స్ఫూర్తిని గెలిపించాలని ఆర్డీవో అచ్యుత అంబారీష్ అన్నారు. అనంతరం ముదునూరి ప్రసాదరాజు క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా:కె వెంకటేశ్వరరావు, వైన్ కాలేజీ ప్రిన్సిపల్ కనకారావు,ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు చల్లారావు, మొగల్తూరు జడ్పిటిసి తిరుమని బాపూజీ, తాసిల్దార్లు సయ్యద్ మౌలానా ఫాజిల్, జి అనిత కుమారి, ఎంపీడీవోలు వీరభద్రరావు, బాబ్జి రాజు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, దొంగ మురళి కృష్ణ, ప్రజా ప్రతినిధులు పీఈటీలు సచివాలయం సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

పొగాకు పంట సాగులో యాంత్రికరణ అవసరం

ఐకార్ - సిటిఆర్ఐ సంస్థ డైరెక్టర్
డాక్టర్ ఎం.మాగంటి శేషు మాధవ్

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ ఐకార్ - సిటిఆర్ఐ పరిశోధన కేంద్రం జీలుగుమిల్లిలో గిరిజన మరియు దళిత ఉప ప్రణాళిక లో భాగంగా పొగాకు రైతులకు పొగాకు సాగు యాంత్రికరణ ఉపయోగాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిటిఆర్ఐ రీసెర్చ్ స్టేషన్‌లో హెడ్‌వైసుబ్బయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐకార్- సిటిఆర్ఐ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం.మాగంటి శేషు మాధవ్ మాట్లాడుతూ పొగాకు సాగులో కూలీల కొరత కారణంగా యాంత్రికరణ అవసరమని తెలిపారు. యంత్రాల ద్వారా పొగాకు పంట తల తుంచటం బేలింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. జీలుగుమిల్లి సిటిఆర్ఐ లో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వివిధ పరిశోధనలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. దళిత మరియు గిరిజన ఉప ప్రణాళిక 2023 - 24 లో భాగంగా వేలం కేంద్రం పరిధిలో ఉన్న అర్హులైన పొగాకు రైతులకు వందమందికి పొగాకు తల తుంచటం, బేలింగ్ చేసే యంత్రాలను రైతులకు ఉచితంగా అందజేశారు. ఇచ్చిన యంత్రాలను ఏ విధంగా వినియోగించాలి అనేదానిపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ మూడు డివిజన్ హెడ్ లు డాక్టర్ సరళ, డాక్టర్ రాజన్ ఖర్, డాక్టర్ ఎల్ కె ప్రసాద్, పీఎంఈ సెల్ మోడల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి కృష్ణ, జీలుగుమిల్లి సిటిఆర్ఐ సిబ్బంది రమేష్, సింహాచలం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్ షర్మిల ఏలూరు రాక

రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాథరావు

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:తొలిసారి ఏలూరు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 25వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు విచ్చేస్తున్నట్టు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాథరావు తెలిపారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నూజివీడు కైకలూరు నియోజకవర్గం కలిపి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు అన్ని నియోజకవర్గాల సమన్వయ కమిటీ సభ్యులు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు వివిధ అనుబంధ సంఘాలు ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్, రైతుభాగం,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ , సేవాదళ్ , ఎన్ఎస్‌యుఐ వివిధ అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాథరావు,ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు మార్ని డి బాబ్జిలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొంటారు.ఉమ్మడి పశ్చిమగోదావరి ఏలూరులోని కంద్రికగూడెంసెంటర్ నందు చింతలపూడి రోడ్డు లోని సుభీభవ కళ్యాణ మండపమునకు విచ్చేస్తున్నారు.కావున అందరూ పాల్గొనాలని యాత్రను విజయవంతం చేయవలసిందిగా ఏలూరు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు కోరారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

- సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశం

ఏలూరు,మేజర్ న్యూస్:విన్నూత్న విధానంలో వ్యర్థాల నిర్వహణ ద్వారా 'స్వచ్ఛ గ్రామాలను' తీర్చిదిద్దేందుకు సర్పంచులు సహకరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో 'ఘన వ్యర్థ వనరుల నిర్వహణ' పై సర్పంచ్ లు, ఎంపిడిఓ లు, డ్వాక్రా సంఘాల సభ్యులతో బుధవారం ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ గ్రామాలు అంశంపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ తడి, పొడి చెత్త నుండి ఏదీ వ్యర్థం కాదని, వాటిని, వ్యర్థాల నుండి కూడా సంపద సృష్టితోపాటు, చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా విన్నూత్న విధానంలో వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం అమలుకు ఏలూరు జిల్లాలోని కైకలూరు, దెందులూరు, భీమడోలు, బుట్టాయిగూడెం మండలంలోని దొరమామిడి, నూజివీడు మండలంలో మోర్సిపూడి గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ 5 గ్రామాలలో తడి,పొడి చెత్త నుండి సంపద సృష్టి లో భాగంగా గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సేకరించిన తడిచెత్త,పొడిచెత్త అదేరోజు తడిచెత్తలో కూరగాయల వ్యర్థాలను పాడి పశువులకు ఆహారంగాను, మిగిలిన తడి చెత్తను వర్మీ కంపోస్ట్ గా చేసేందుకు వర్మీ కంపోస్ట్ షెడ్ కు తరలించడం, ప్లాస్టిక్ వంటి పొడి చెత్తను రీసైక్లింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమం అమలుపై స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ అడ్వైజర్ వెల్లురి శ్రీనివాసన్ సవివరంగా వివరించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె .సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డి ఆర్.డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయరాజు,ఆర్ డబ్ల్యూఎస్ సూపెరింటెండెండింగ్ ఇంజనీర్ సత్యనారాయణ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏ డి రాకాడ మణి , సర్పంచ్ లు, ఎంపిడిఓ లు, డ్వాక్రా సంఘాల సభ్యుల ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమం సక్రమంగా అమలు చేసిన భీమడోలు సర్పంచ్ ని జిల్లా కలెక్టర్ సత్కరించారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

ఏలూరులో స్థానిక సెంట్ తెరిసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మెర్సి పాల్గొన్నారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఆడపిల్లకు ఆమె నేపథ్యంలో లేదా పరిస్థితుల్లో సంబంధం లేకుండా విద్య,ఆరోగ్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు ఉండాలి అని తెలిపారు. సురక్షితమైన వాతావరణంలో స్వేచ్ఛగా హాయిగా ఎదిగే అవకాశాలు ఎలాంటి హింస,విపక్ష ,వేధింపులు లేని సమాజం నేటి ఆడపిల్లల కల కావాలి ఈ కల పండే రోజు త్వరలోనే రావాలని మన ఆడబిడ్డలుహాయిగా ఎదగాలు అందరం కోరుదాం అని ప్రసంగించారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

ఏలూరు,మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, వినియోగం తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువ ఓటర్లకు ఓటరు